AP POSTAL H/RMY/101/2018-20
తెలుగు దినపత్రిక
కోస్తా ఎన్‌కౌంటర్
సంపుటి : 3 సంచిక : 208 | మంగళవారం, జనవరి 1, 2019 | Contact : 8919754345 | costaencounter@gmail.com Costaencounterofficial | పేజీలు : 4 | వెల : 3/-
Published from Rajamahendravaram, Circulated in East, West Godavari, Vijayawada, Guntur, Visakhapatnam & Srikakulam



పల్లా వెంకన్న నర్సరీలో విరివనం
- వార్త 2లో

ఆర్యాపురం బ్యాంక్‌లో.. ఎక్స్‌టెన్షన్

ఐదేళ్ల పదవీ కాలం .. తీవ్రస్థాయిలో అవినీతి, అక్రమాల పర్వం .. సహకార రంగంలో వందేళ్ల ఖ్యాతికి పోలీసు కేసుల సాక్షిగా పడిన తూట్లు .. ఇదీ రాజమండ్రిలోని ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రతిష్టకు మాయని మచ్చగా మిగిలిన ఘటనలు. అయినా పాలకవర్గం తమ పదవీ కాలాన్ని పొడిగించుకోవడానికి ప్రభుత్వ పెద్దల చుట్టూ సాగిస్తున్న ప్రయత్నాల ఘట్టాలు. ఆర్యాపురం బ్యాంకు .. ప్రముఖుల అధికార దాహంపై కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక కథనం

వార్త 3లో..



మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : దశాబ్దాలు గడిచినా పరిష్కారం కాని సమస్యలను తెలుగుదేశం ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చేస్తుందని ఉప ముఖ్యమంత్రి, హోం శాఖ మంత్రి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. సోమవారం కాకినాడ రూరల్ మండలం తూరంగి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర సమగ్ర రక్షిత త్రాగునీరు పథకాన్ని రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి తో కలసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా తూరంగి గ్రామంలో మంచినీటి కొరత ఉందని, గత ప్రభుత్వాలు హయాంలో ఏమీ చేయలేకపోయారని ఆయన అన్నారు. సుమారు 12 కోట్ల రూపాయలతో నిర్మించిన మంచినీటి పథకం ద్వారా గ్రామ ప్రజలకు ఎటువంటి మంచి నీటి కొరత ఉండదని తెలిపారు.పక్క గ్రామాల కూడా ఈ పథకం ద్వారా మంచినీరు అందించవచ్చని అన్నారు .తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రజల







అవసరాలను తీర్చే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చంద్రబాబు ని విమర్శించడానికి సరిపోడని, ఎవరితో ఎలా మాట్లాడాలో నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు.ఇకపై చంద్రబాబుపై ఎటువంటి విమర్శలు చేసిన



సహించేది లేదని, తదుపరి పరిణామాలు తీవ్రంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ రూరల్ నియోజకవర్గంలో సుమారు 102 కోట్లతో మంచి నీటి ట్యాంకులు అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు చేశామని,ఇందులో భాగంగా మొదటి విడతగా 42 కోట్లు నారా లోకేష్ విడుదల చేశారని అన్నారు. శ్రీ వెంకటేశ్వర సమగ్ర రక్షిత త్రాగునీరు పథకం ద్వారా త్వరలో ఇంటింటికి మంచినీటి కనెక్షన్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నాలుగున్నరేళ్ల లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కాకినాడ రూరల్ నియోజకవర్గాన్ని అభివ ృద్ధి చేశామని ఆమె తెలిపారు. అనంతరం మంచినీటి పథకం ద్వారా మహిళలకు బిందెలతో నీళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి,ఎంపీపీ పుల్ల సుధా చందు,జడ్పిటిసి కాకరపల్లి సత్యవతి చలపతిరావు,జడ్పి కోఆప్షన్ సభ్యులు ప్రకాష్ గౌడ్, సంపర మార్కెట్ కమిటీ చైర్మన్ కర్రీ వెంకట రాజు, బెజవాడ సత్యనారాయణ పలువురు టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మహిళా నక్సలైట్ లొంగుబాటు



కోస్తా ఎన్ కౌంటర్, పోలవరం : మండల కేంద్రంలో డిఎస్పి కార్యాలయం వద్ద సోమవారం ఉదయం పదకొండున్నర గంటలకు ధర్మన్న దళానికి చెందిన మహిళా నక్సలైట్ సీతారత్నం అలియాస్(ప్రకాశ్ రెడ్డి) లొంగిపోయినట్లు పోలవరం డి ఎస్ పి ఎ టి వి రవికుమార్ తెలిపారు. డి.ఎస్.పి తెలిపిన వివరాల ప్రకారం బుట్టాయిగూడెం మండలం రెడ్డి కోపల్లె గ్రామానికి చెందిన వేట్ల సీతారత్నం కేఆర్ పురం ఐటిడిఏ లో 10వ తరగతి వరకు చదువుకున్నది. అనంతరం కొయ్యలగూడెంలో ఇంటర్ మొదటి సంవత్సరం వరకూ చదివి సగంలో చదువు మానివేసింది. చిన్నతనం నుండి విప్లవ భావాలు కలిగి ఉండడంతో ఆమె ఉన్న పరిసరాలలో అరుణోదయ సాంస్క ృతిక న ృత్య ప్రదర్శనలకు, విప్లవ సమావేశాలకు అప్పుడప్పుడు వెళ్తూ వస్తూ ఉన్న సందర్భంలో ధర్మన్న దళం సభ్యులతో పరిచయాలు పెంచుకుంది. వారి విప్లవ భావాలకు ఆకర్షితురాలై ఇంట్లో ఎవరికీ చెప్పకుండా 2015 సంవత్సరంలో ధర్మన్న దళంలో చేరింది. కొంతకాలం పశ్చిమగోదావరి జిల్లా అడవుల్లో ఉండి,తర్వాత దళ సభ్యులతో తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం అటవీప్రాంతాల్లో దళ సభ్యురాలిగా పని చేసింది.దళం యొక్క పోకడలు నచ్చక దళం సభ్యులతో అభిప్రాయ భేదాలు రావడంతో, దళంలో పలు ఇబ్బందులకు గురై సీతారత్నం అలియాస్ (ప్రకాష్ రెడ్డి) ధర్మన్న దళంనుండి 2018వ సంవత్సరం అక్టోబర్ నెలలో దళంనుండి బయటికి వచ్చేసింది. అలా వచ్చిన ఆమె బుట్టాయిగూడెం మండలం రెడ్డికోపల్లి గ్రామంలో ఆమె తల్లిదండ్రుల వద్దకు వచ్చినట్టు తెలిసిన సమాచారం మేరకు జిల్లా ఎస్ పి ఎన్ రవి ప్రకాష్ ఆదేశాల మేరకు పోలవరం డి ఎస్ పి ఎ టి వి రవికుమార్, బుట్టాయిగూడెం ఎస్ఐ ఆనందరెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆమెపై నిఘా ఉంచి ఆమె రాకపోకలను గమనించి ఆమెను సంప్రదించారు. ఆమె దళం సభ్యులతో అభిప్రాయబేధాల వల్ల పోలీసువారికి లొంగిపోతున్నట్లు అంగీకరించినట్లు డి ఎస్ పి తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దళిత కవి సమ్మేళనం



కోస్తాఎన్‌కౌంటర్, రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మరియు రాష్ట్ర భాషా సాంస్క ృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రముఖ కవి, ప్రభుత్వ జాషువా అవార్డు గ్రహీత డాక్టర్ కత్తిమండ ప్రతాప్ సారధ్యంలో రాజమహేంద్రవరం ఆనం రోటరీ హాలునందు 2019 జనవరి 6న "దళిత పొయిట్స్ మీట్ & కవి సమ్మేళనం జరగనున్నది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కరపమండలం గురజనాపల్లిలో బ్రోచర్ ఆవిష్కరించారు. మద్దావారితోపాటు బొడ్డు అప్పారావు, కొల్లు వెంకటరమణ, దారా ఈశ్వర్రావు, పాలిక నాగుబాబు తదితరులు పాల్గొన్నారు. దళిత కవిత్వంపై సాహిత్య సదస్సు జరుగనున్నదని, సుమారు 150 మంది కవులు ఈ కవి సమ్మేళనంలో పాల్గొనున్నారని, ప్రభుత్వ భాషా సాంస్క ృతికశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ దళిత పొయిట్ మీట్ కవిసమ్మేళనంలో పాల్గొనే కవులకు, రచయితలకు ప్రభుత్వ సర్టిఫి కెట్, శాలువా, మెమెంటోతో అతిధులచే సన్మానం జరగనున్నదని, పుస్తక ఆవిష్కరణలు , చర్చా గోష్ఠి, కవితాగానం ఇత్యాదులు ఉంటాయని ఈ సభకు ఆర్గనై జింగ్ కమిటీ ముఖ్య సభ్యులు మద్దా సత్య నారాయణ తెలిపారు.

అనూస్ కేలండర్ ప్రారంభం



కోస్తా ఎన్ కౌంటర్, రావులపాలెం : అన్న పూర్ణా ఆర్ఫాన్స్ సేవ సమితి 2019 నూతన సంవత్సర కేలండర్ ను స్థానిక సి.అర్ సి లో సి ఆర్ సి రూపశిల్పి గొలుగూరి వెంకట రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా అనూస్ సేవలను ఆయన కొనియాడారు కార్యక్రమం లో సి అర్ సి అధ్యక్షులు కనికిరెడ్డి ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి అనూస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు చింతా మోహిత్ క ృష్ణ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గిటార్ రోజా కార్యక్రమం



కోస్తా ఎన్‌కౌంటర్, రావులపాలెం : రావులపాలెం సత్యసాయి సేవా ఆశ్రమంలో గిటార్ రోజా పుట్టిన రోజు సంద ర్భంగా ఇచ్చిన కార్యక్రమం ఆకట్టుకుంది ఈ సందర్భంగా రోజా గిటార్ పై పలు సినీ గీతాలను వాయుంచి ఆశ్రమ చిన్నారులను అల రించింది అనంతరం చిన్నారుల మద్య కేక్ కట్ చేసి చిన్నారులకు చక్కటి విందును ఏర్పాటు చేసింది కార్యక్రమంలో మన్యం వర్ధన రావు గొలుగూరి ఆది రెడ్డి గొలుగూరి సత్యనారాయణ రెడ్డి పడాల రామకృష్ణా రెడ్డి మరియు వారి మిత్ర బ ృందం పడాల బాపి రెడ్డి శ్యామ్ మాజిక్ ఫ్యామిలీ పాల్గొన్నారు

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు



కోస్తా ఎన్ కౌంటర్, ఏలేశ్వరం : లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. మండ లంలోని లింగపర్తి గ్రామం లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సుమారు 100 మంది పిల్లలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. గ్రామంలో ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు పూర అప్పన్న బాబు, కార్యదర్శి అలమండ దుర్గా వెంకట ప్రసాద్ అధ్యక్షతన పట్టణానికి చెందిన అమ ృత చంటి పిల్లల ఆసుపత్రి వైద్యులు సునీల్ సుమారు 100 మంది పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ముందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చిక్కాల లక్షణ రావు, సామంతుల వెంకటేశ్వరరావు, చందు వోలు నాగరాజు, పూర నాని, కప్పల నాగభూషణం, హరి చంద్రశేఖర్, చిదంబరం తదితరులు పాల్గొన్నారు.

1న ఆకివీడు ఆర్య వైశ్య సంఘం

నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

- విశిష్ట అతిథిగా నెరెళ్ళ పెదబాబు





కోస్తా ఎన్‌కౌంటర్, ఆకివీడు : జిల్లాలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన ఆకివీడు ఆర్యా వైశ్యా సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జనవరి 1వ తేదీ మంగళవారం సాయంత్రం, ఆకివీడు ఆర్యా వైశ్య కళ్యాణ మందిరంలో జరుగుతుంది అని సంఘం తాజా మాజీ అధ్యక్షులు గుర్రం శ్రీనివాసరావు తెలిపారు. ప్రమాణ స్వీకారం కార్యాక్రమానికి విశిష్ట అతిథిగా ఆర్యా వై శ్య ప్రముఖులు, బిజేపి నాయకులు, ఎఫ్ సి ఐ మెంబర్ నెరెళ్ల ఎస్ ఏ వీ వి వీ ఎన్ సత్యనారాయణ (పెదబాబు), ముఖ్య అతిథులుగా జూపూడి క ృష్ణా జమిందార్, గొంట్ల నరసింహ రావు, పులవర్తి లక్ష్మణ స్వామి (అనీ బాబు), ఆకివీడు మాజీ సర్పంచి, టీడీపీ నాయకులు, గొంట్ల గణపతి, హజరౌ తారాన్నరు. ఈ సందర్భంగా తాజా మాజీ అధ్యక్షులు గుర్రం శ్రీనివాసరావు మాట్లాడుతూ 1970 వ సంవత్సరంలో జూపూడి క ృష్ణా అధ్యక్షతన ఆకివీడు ఆర్యా వైశ్యా సంఘం ఏర్పడిందన్నారు. ఆనాటి నుంచి దాతల సహకారంతో,దిన, దిన అభి వ ృద్ధి చెందుతుందని అన్నారు. జూపూడి క ృష్ణా అధ్యక్షతన ఏర్పాటైన సంఘం 1974 లో మొదటి భవనం నిర్మించింది అన్నారు. ఆనాటి నుంచి 2000 సంవత్సరం వరుకు జూపూడి క ృష్ణా అధుక్షులుగా ఉన్నారన్నారు. అనంతరం 2011 లో పులవర్తి అయ్యన్న బాబు అధ్యక్షతన ఏర్పాటైన సంఘం ఏ సీ ఫంక్షన్ హాలు,2014 వరకు అధుక్షులు గా ఉన్న గొంట్ల గణపతి ఏ సీ డైనింగ్ హాల్ నిర్మాణం చేసింది అన్నారు.2015నుండి2018 వరకు తాను అధ్యక్షులుగా సుమారు 70 లక్షలతో ఏ సీ ఫంక్షన్ హాలు, ఇతర అభివ ృద్ధి పనులు పూర్తి చేసామని గుర్రం శ్రీనివాసరావు తెలిపారు. ఆర్యా వైశ్యా కళ్యాణ మందిరంలో ఎన్నో వివాహాలు జరిగాయి , అని, అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. గౌరవ అధ్యక్షులుగా గుర్రం శ్రీనివాసరావు, అధ్యక్షులుగా పులవర్తి లక్ష్మణ్, ఊపా దుక్షులు గా కొల్లి పర లక్ష్మణ రావు, చొప్పెర్ల కనక లింగేశ్వర గుప్తా, గొంట్ల క ృష్ణ మూర్తి, పేరూరి రాధా క ృష్ణ, కార్యా దర్శి గా చొప్పెర్ల బలరామ్ బాబు, కోసాధికారిగా గుర్రం లక్ష్మణ రావు మంగళవారం ప్రమాణ స్వీకారం చేస్తారని శ్రీను తెలిపారు.

కళాత్మనైపుణ్యాలను అభివృద్ధి చేయాలి

- డాక్టర్ ఎమ్.బి.ఎస్. శర్మ



కోస్తా ఎన్‌కౌంటర్, ఏలూరు ప్రతినిధి : స్థానిక శ్రీరామ్ నగర్ నందలి శ్రీశ్రీ పబ్లిక్ స్కూల్‌లో చిన్నారులు నూతన సంవత్సరాన్ని స్వాగతించడం కొరకు పుష్పగుచ్చాలను తయారు చేసారు.మన పరిసరాలలో లభించే రంగు రంగుల పువ్వులను సేకరించి ఎంతో నైపుణ్యంతో సృజనాత్మకంగా పుష్పగుచ్చాలను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ విద్యాసంస్థల అధినేత ఎమ్.బి.ఎస్. శర్మ మాట్లాడుతూ విద్యార్థులలో ఇటువంటి కళాత్మక నైపుణ్యాలను అభివృద్ధి చేయాలని చెప్పారు. చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఇన్‌చార్జి ఎమ్. రాధిక, వి.ఎన్.ఎస్ఎస్. శైలేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన శకం.. పల్లవెంకన్న నర్సరీలో విరివనం

కోస్తా ఎన్‌కౌంటర్, కడియం నూతన సంవత్సరానికి కడియం పల్ల వెంకన్న నర్సరీలో అత్యద్భుతంగా విరివసంతం స్వాగతం పలికింది. అనేక రకాల విదేశీ, స్వదేశి మొక్కలతో వేలాది మొక్కలు కూర్చి కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మొక్కల నమూనాను కూర్పు చేసారు. 'హ్యాపీ న్యూ ఇయర్ 2019'తో పాటు మనుషులు అంతా కలిసుండాలని చాటి చెబుతూ చక్కటి లోగోను మొక్కలతో రంగరించారు. చుట్టూ రకరకాల డిజైన్‌లను కనువిందుగా మొక్కలతో అలంకరించారు. రంగురంగుల కాంతులు విరజిమ్ముతూ పత్ర హరితం వెదజల్లుతూ, పర్యావరణ సహితంగా పర్యాటకంగా నూతన సంవత్సరాలు చెబుతున్న ఈ విరివన కూర్పు సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. నర్సరీ రైతులు పల్ల సత్తిబాబు, పల్ల సుబ్రహ్మణ్యం, పల్ల గణపతి, పల్ల వెంకటేష్, వినయ్‌లు గత 15రరోజులుగా దృష్టిసారించి ఎంతో ఆసక్తితో వ్యయ ప్రయాసలతో దీన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

రెవెన్యూ అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం



కోస్తా ఎన్‌కౌంటర్, అంబాజీపేట : అంబాజీపేట మండల తహాశీల్దార్ తీరు ఏ మాత్రం బాగోలేదని ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తున్నారని పి గన్నవరం ఎమ్మెల్యే పులపర్తి నారాయణమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు . స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలోమండల పరిషత్ అధ్యక్షుడు దాసరి వీరవెంకట సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన బడ్జెట్ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సహకరిస్తేనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రభుత్వానికి చెడ్డ పేరు రావడమే కాకుండా ప్రజాప్రతినిధులపై ఆ ప్రభావం చూపుతుందన్నారు . ఎమ్మెల్యే చెప్పినా స్థానిక ప్రజా ప్రజాప్రతినిధులు చెప్పినా అంబాజీపేట తహసీల్దార్ శ్రీనివాస్ ఏ మాత్రం పట్టించు కోవడం లేదని ఎమ్మెల్యే మండిపడ్డారు . సమావేశాలకు కూడా ఆయన హాజరు కాకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు .ఆర్ అండ్ బి అధికారులు సమావేశానికి రాకపోవడంపై మండిపడ్డారు . గ్రామాల్లో విచ్చలవిడిగా అనుమతి లేని ఫ్లెక్సీలు విగ్రహాలు వెలుస్తున్నాయని వాటిని అదుపు చేయాలని అధికారులకు సూచించారు .డ్వాక్రా యానిమేటర్లు గ్రూపు సభ్యుల దగ్గర రుణాలు మంజూరు చేసినప్పుడు అక్రమ వసూళ్ల చేస్తున్నారని అటువంటి వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు . ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి అభివ ృద్ధి పనులు చేపడుతున్నప్పటికీ కొందరు కాంట్రాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సాంక్షన్ ఆర్డర్ ఇచ్చినప్పటికీ పనులు చేయకపోవడంపై ఎమ్మెల్యే తీవ్రంగా మండిపడ్డారు . ఇదిలా ఉండగా అమలాపురం ఎంపీ పండుల రవీంద్రబాబు ఆయనకిష్టం వచ్చినప్పుడు మాత్రమే వచ్చి వెళుతున్నారని నియోజకవర్గ ప్రజలతో ఏమాత్రం సంబంధాలు లేకుండా వ్యవహరిస్తున్నారని అభివ ృద్ధికి సహకరించడం లేదని ఎమ్మెల్యే దుయ్యబట్టారు . ఈ సమావేశంలో మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ 2019-20 సంవత్సరానికి గాను 54 వేలు మిగులు బడ్జెట్గా ఉందన్నారు . మండల విద్యాశాఖాధికారి మాట్లాడుతూ బడికొస్తా కార్య క్రమంలో జనవరిలో 490 సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు అలాగే 6000 మంది విద్యార్థులకు ఆప్కో ద్వారా యూనిఫారమ్స్ పంపిణీ చేస్తామన్నారు . జనవరి పదవ తేదీన ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులను అమరావతి తీసు కెళ్ళనున్నట్లు తెలిపారు . ఇరిగేషన్ ఎఇ అప్పలరాజు మాట్లా డుతూ మార్చి నెలాఖరుకి కాలువలు మూసివేయడం జరుగుతుందని రైతులు తొందరగా వరి నాట్లు వేసుకుని నీటి ఎద్దడి రాకుండా చూసుకోవాలన్నారు . అలాగే ముక్కామల లాకు మోడరేషన్ చేయనున్నట్లు తెలిపారు . మండల పరిషత్ ఉపాధ్యక్షులు నిమ్మకాయల సుబ్బా రావు(చిన్న) హౌసింగ్ ఎఇ డి శ్రీనివాస్ ఆర్డబ్లుఎస్ జెఇ కె. రాజశేఖర్ ఏవో ఎం విజయలక్ష్మి ఈఓపీఆర్డీ బీ. మంగాదేవి పంచాయతీ రాజ్ జెఇ కె. మల్లేశ్వరరావు , ఆర్ ఐ బాలామణి పలువురు అధికారులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .

ఆర్యాపురం బ్యాంకులో.. ఎక్స్ 'టెన్షన్'

- అవినీతి , అక్రమాలు వెలుగుచూసినా .. కానరాని చర్యలు
- ఎన్నికలు నిర్వహించే ధైర్యంలేని ..టిడిపి సర్కారు
- పాలకవర్గం పదవీకాలం ముగిసినా .. పొడిగింపుకు యత్నాలు
- మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు
- కలెక్టర్ చేతుల్లోకి బ్యాంకు నిర్వహణ వెళ్లేనా?

కోస్తాఎన్‌కౌంటర్ ప్రత్యేక ప్రతినిధి రాజమహేంద్రవరం : ఆంధ్రప్రదేశ్ సహకార రంగంలో ప్రత్యేక స్థానాన్ని.. అర్బన్ బ్యాంకులలో తనదైన ఖ్యాతిని సంపాదించిన ఆర్యాపురం కో ఆపరేటివ్ బ్యాంకుపై వేలాదిమంది డిపాజిట్‌దారుల, కస్టమర్ల భవిష్యత్తు ఆధారపడి ఉంది. రాజమహేంద్రవరం లో ప్రఖ్యాతి గాంచిన ఆర్యాపురం బ్యాంకుకు ఇటీవలి కాలం వరకు ఛైర్మన్ చల్లా శంకర్‌రావు ఆధ్వర్యంలో పాలకవర్గం బాధ్యతలు నిర్వర్తించింది. 2014 నుంచి డిసెంబరు 28 వరకు సాగిన చల్లా శంకరరావు పాలకవర్గం పదవీకాలం ముగిసింది. ఈ ఐదేళ్ల పదవీకాలంలో ఆర్యాపురం బ్యాంకుకు విస్తృతంగా బ్రాంచ్‌లు పెరిగాయి. రాజమండ్రి తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లోను బ్రాంచు లను ఏర్పాటు చేసి వ్యాపారాన్ని రూ.600 కోట్లకు పైగా టర్నోవర్‌కు పెంచారు. అభివృద్ధి బాట పట్టించారు. ఇదేక్రమంలో ఆర్యాపురం బ్యాంకుపై తీవ్ర స్థాయిలో అవినీతి, అక్రమాలకు సంబంధించి ఆరోపణలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా బంగారం , గృహ రుణాలకు సంబంధించి స్కామ్‌లు చోటు చేసుకున్నట్లు నిగ్గుతేలింది. గుంటూరు బ్రాంచ్‌లో పనిచేసే వినోద్, శంకర్‌జీ అనే ఉద్యోగులు ఆర్థిక పరమైన అవకతవకలకు పాల్పడినట్లు బట్టబయలు అయ్యింది. వీటిపై కోస్తాఎన్‌కౌంటర్ సంచల నాత్మక కథనాలను అందించింది. పాలకవర్గాన్ని మేలుకొలపడంతో పాటు .. బ్యాంకు దెబ్బ తినకుండా అవసరమైన మరమత్తులు చేసు కుంటారన్న ఉద్దేశ్యంతో మేలుకొలుపే వార్తలను అందించింది. ముఖ్యంగా కొంతమంది డైరెక్టర్లు .. బ్యాంకు అధికారులు, ఉద్యోగులను తమ చెప్పుచేతల్లో పెట్టుకొని ఆర్థికపరమైన అక్రమాలకు బరితెగించారన్న విషయాన్ని వెలుగులోకి తీసుకొచ్చింది. ప్రధాన బ్రాంచ్‌తో పాటు తిలక్‌రోడ్డు, కోటగుమ్మం బ్రాంచ్‌లోనూ అక్రమాలు జరిగాయన్న అంశాలను ప్రజలదృష్టికి తీసుకువచ్చింది. బ్యాంకులో మెచ్యూరిటీ పూర్తి అయిపోయిన ఖాతాలకు(మెచ్యూర్డు ఫిక్స్‌డ్ డిపాజిట్లు) సంబంధించి గతంలో పలు అవకతవకలు జరిగినట్లు తెలుస్తోంది. ఇక కొందరు డైరెక్టర్లు బ్యాంకు లోని ప్రజాధనంతో వడ్డీవ్యాపారం నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా బ్యాంకు, ఇతర బ్రాంచిలలో ఉద్యోగాల భర్తీ పేరుతో పెద్ద ఎత్తున సొమ్ములను లంచాల రూపంలో స్వీకరించారన్న ఆరోపణలున్నాయి.తమకు కావాలసిన వారికి..తమ చెప్పుచేతల్లో ఉండేవారికి పోస్టులు కట్టబెట్టి..ఉద్యోగుల్లో కూడా తమకు అనుకూలమైన వారిని నియమించుకున్నట్లు తెలుస్తోంది.బ్యాంకు నిర్వహణ, ఆర్థిక కార్యాకలాపాల విషయంలో తీవ్రస్థాయిలో అవకతవకలు చోటు చేసుకుంటున్నప్పటికీ బ్యాంకు పాలకవర్గం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించింది. మీడియాలో వరుస కథనాలతో ఉలిక్కిపడిన చల్లా శంకరరావు పాలకవర్గం దిద్దుబాటు(తూతూ మంత్రంగా) చర్యలకు ఉపక్రమించింది. దీనిలో భాగంగానే గుంటూరులో పనిచేసిన వినోద్,శంకర్‌జీల పై పోలీసు కేసులు పెట్టింది. బ్యాంకు కార్యక్రమాలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రచారకార్యక్రమాలు నిర్వహించడం .. మంత్రులు , ప్రముఖులను ఆహ్వానించి భారీగా సొమ్ములు ఖర్చు చేయడం అడ్డుఅదుపు సాగిన వైనంపైనా నగరంలో ప్రముఖులు, ప్రజలు తీవ్రంగానే చర్చించుకుంటున్నారు. బ్యాంకు ధనాన్ని ఇష్టారీతిగా మంచినీళ్లప్రాయంగా ఖర్చు చేయడం సదరు పాలక వర్గానికే దక్కిన మహద్భాగ్యం. పెద్దఎత్తున విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తడంతో.. బ్యాంకు వార్షికోత్సవం అనంతరం .. తప్పనిసరి పరిస్థితులల్లో మీడియా సమావేశం నిర్వహించి ఛైర్మన్ చల్లా శంకరరావు వివరణ ఇచ్చారు. వినోద్ వద్దనుంచి రూ.4.50లక్షలు, శంకర్‌జీ నుంచి రూ.40 లక్షలకు పైగా రికవరీ చేసినట్లు చెప్పుకొచ్చారు. తమ పాలక వర్గం అద్భుతంగా పనిచేసి బ్యాంకుని అభివృద్ధిని చేసిందని.. బ్యాంకు అధికారులు, ఉద్యోగులు మాత్రం సక్రమంగా పనిచేయకపోవడం వల్ల అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ సెలవిచ్చి తప్పుకున్నారు.బ్యాంకులో ఏమైన అవకతవకలు జరిగితే మాత్రం సిబ్బంది తప్పిదమని చెప్పడం..ఏమైన విజయాలు సాధిస్తే మాత్రం అది తమ ఘనత చెప్పుకోవడం వారికే చెల్లింది.

అధికార మత్తు

ఆర్యాపురం బ్యాంకు పాలకవర్గం పదవీకాలం డిసెంబర్ 28తో ముగిసిపోయింది. ఐదేళ్ళపాటు సాగిన ఛైర్మన్ చల్లా శంకర్రావు పాలకవర్గంపై తీవ్ర స్థాయిలో విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తినప్పటికీ..డిసివో, డిఆర్ కార్యాలయాలు మాత్రం ముడుపుల మత్తులో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు మరో ఏడాది పాటు తమ పదవీకాలాన్ని పొడిగించుకోవడానికి శంకర్రావు పాలకవర్గం ప్రభుత్వంలోని పెద్దలు, మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ విశ్వప్రయత్నాలూ సాగిస్తున్నట్లు ప్రచారం సాగుతోంది. సహకార రంగంలో వంద కోట్ల టర్నోవోవర్ దాటిన ఏ బ్యాంకుకైనా పాలకవర్గం పదవీకాలం ముగిసిపోతే..కలెక్టర్ ఆధీనంలోకి వెళ్తుంది. స్థానికంగా ఉండే సబ్ కలెక్టర్ గానీ, కమిషనర్‌లను గాను బ్యాంకు ఇన్‌చార్జిలుగా, ప్రత్యేక అధికారులుగా నియమిస్తారు. కానీ రెండు రోజుల క్రితం శంకర్రావు పాలకవర్గం పదవీ కాలం ముగిసినప్పటికీ ఇంత వరకు బ్యాంకు బాధ్యతలను ఎవరికి అప్పగించారు అన్న విషయంపై స్పష్టత లేకుండా పోయింది. సేవ చేసేందుకు మరీ ఇంతగా పాకులాడే పాలకవర్గం ముందెన్నడూ ఎవరూ చూసి ఉండరన్న వ్యాఖ్యలు నగరంలో వినిపిస్తున్నాయి. ఏదో విధంగా ప్రభుత్వంలోని పెద్దలు, మంత్రులను మచ్చిక చేసుకుని తమ పదవీ కాలాన్ని పొడిగించుకునేందుకు అన్ని దారులు వెతుకుతున్నారని సమాచారం. అమరావతి, గుంటూరులోని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మరోవైపు ఆరు నెలలపాటు పొడిగింపు వచ్చినట్లు నగరంలోని పెద్దల వద్ద ప్రచారం కూడా చేసుకుంటున్నట్లు గుసగుసలు విన్పిస్తున్నాయి.

చర్యలేవి?

ప్రజల నమ్మకంతో..ఆర్థిక మూలాలతో నడుస్తున్న ఆర్యాపురం వంటి బ్యాంకులు సక్రమంగా నడవాల్సి ఉంటుంది. పాలకవర్గాలతోపాటు అధికారులు నీతి,నిజాయితీలతో, అంకితభావంతో సేవలందించాల్సి ఉంటుంది. అదే సమయంలో అవకతవకలు, అక్రమాలపై సకాలంలో చర్యలు తీసుకోకపోతే మరో చార్మినార్, కృషి బ్యాంకుల తరహాలో కుప్పకూలే ప్రమాదమూ పొంచి ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, సహకార శాఖ ఉన్నత అధికారులు ఆర్యాపురం బ్యాంకు వంటి సహకార వ్యవస్థల్లో అక్రమాలపై దృష్టి సారించాలి. సమగ్ర విచారణ జరిపించాలి. వ్యవస్థను సక్రమంగా ముందుకు నడిపించాలంటే..అధికార దాహంతో పదవీకాలాల కోసం పాకులాడే పాలకవర్గాలకు అవకాశం ఇవ్వడం మాని..పారదర్శక విధానాలను అమలులోకి తీసుకురావాలి.

వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి




కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఒకటవ పట్టణ ట్రాఫిక్ ఎస్సై అలీ ఖాన్ అన్నారు.సోమవారం కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెం వంతెనపై తన సిబ్బందితో ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విశాల్ గున్నీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా దస్త్రాలు కూడా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. కార్లలో ప్రయాణం చేసే వారు సీటు బెల్టు తప్పనిసరిగా పెట్టుకోవాలని ఆయన సూచించారు. తద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చున్నారు. మద్యం సేవించి వాహనాలు నలుపు కూడదని అలా నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా వాహన దారులకు ట్రాఫిక్ నిబంధనలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ట్రాఫిక్ కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో సేవా కార్యక్రమాలు

12 చర్చ్‌ల పాస్టర్లను సన్మానించిన అంబేద్కర్ యూత్



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : గ్రామ ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాస్టర్ లు అహర్నిశలు ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్నారని గంగనాపల్లి వైకాపా నాయకుడు పాండ్రంకి రాజు అన్నారు. ఆదివారం





కాకినాడ రూరల్ మండలం గంగనాపల్లి గ్రామంలో పాండ్రంకి రాజు,యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకల్లో భాగంగా పాస్టర్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును గ్రామంలో ఉన్న 12 చర్చ్ ల పాస్టర్లను వేదికపై ఆహ్వానించి వారితో కేక్ కటింగ్ చేయించి క్రైస్తవ భక్తులకు అందజేశారు.అనంతరం పాస్టర్లకు శాలువాలు కప్పి మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పాండ్రంకి మాట్లాడుతూ గంగనాపల్లి గ్రామంలో 12 చర్చి లు ఉన్నాయని, క్రిస్మస్ మాసంలో వారిని ఒకే వేదికపై సన్మానించి కోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు.గ్రామ ప్రజలందరూ నిత్యం సుఖ సంతోషాలతో ఉండాలని వారికోసం పాస్టర్ ప్రత్యేక ప్రార్థన లు చేస్తున్నారని చెప్పారు. ఈ సన్మాన కార్యక్రమానికి అందరూ సహకరించారని వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. క్రిస్మస్ మాసంలో క్రీస్తును ఆరాధించడం వల్ల అందరికీ మేలు చేకూరుతుందని ఆయన తెలిపారు. అనంతరం పేద వ ృద్ధులకు సుమారు 150 మందికి చీరలు దుప్పట్లు పంపిణీ చేశారు. సేవా కార్యక్రమాల్లో నాతోపాటు నా స్నేహితులు కూడా ఎంతో సహాయ సహకారాలు అందించారని వారిని ఎన్నటికి నేను మరువలేనన్నారు.అనంతరం పాస్టర్లు మాట్లాడుతూ ఒకే వేదికపై ఇంత మందిని తీసుకొని వచ్చి సన్మానం చేయడం మామూలు విషయం కాదని అన్నారు.భవిష్యత్తులో రాజు, వారి స్నేహితులు మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి దేవుని ఆశీస్సులు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీ పోర్ట్ ప్రమాద బాధితులకు నులుకుర్తి పరామర్శ



కోస్తా ఎన్ కౌంటర్, కాకినాడ రూరల్ : కాకినాడ డీప్ వాటర్ పోర్టు నందు జరిగిన ప్రమాదంలో క్షతగాత్రులను రాష్ట్ర కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు, కాకినాడ రూరల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జీ నులుకుర్తి వెంకటేశ్వర రావు పరామర్శచించారు.సోమవారం కాకినాడ రూరల్ మండలం సర్పవరం జంక్షన్ వద్ద ఉన్న ట్రస్టు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాధితులును ఆయన పరామర్శించి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా నులుకుర్తి మాట్లాడుతూ కాకి నాడ సీ పోర్టు యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా ఇటువంటి ప్రమా దాలు జరుగుతున్నయి అని అన్నారు. ఇందులో ప్రభుత్వ అధి కారులు నిర్లక్ష్యం కూడా దాగి ఉందన్నారు. సక్రమంగా అధికారులు తనిఖీలు చేసి ఉంటే ఈ పరిస్థితి ఏర్పడేది కాదని, బడా వ్యాపారులు కు అధికారులు దాసోహం చేస్తు సక్రమంగా తనిఖీలు నిర్వహించిక పోవటంతో ఈ పరిస్థితి దాపురించి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధితులకు కంపెనీ యాజమాన్యం అండ గా ఉండాలని కోరారు. భాధితులు కు మెరుగైన వైద్య చికిత్స అందించటం తో పాటు వారు పూర్తిగా కోలుకొనే వరకు కంపెనీ యాజమాన్యం బాధ్యత వహించాలని అలాగే బాధితులు కోలుకొన తర్వాత కూడా వారు కి అండగా ఉండాలని అన్నారు. బాధితులకు ఏ అవసరం వచ్చినా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ చైర్మన్ చెక్క నూక బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కోల ప్రసాద్ వర్మ, పి.సి.సి సంయుక్త కార్యదర్శి దాట్ల గాంధీ రాజు, కాకినాడ రూరల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లి సతీష్ తదితరులు పాల్గొని ఉన్నారు.

అభివృద్ధే ధ్యేయం

- శాసనమండలి ఇన్‌చార్జి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం
- 15 కోట్లతో రోడ్డు అభివృద్ధికి శ్రీకారం
- పలు బీసీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన









కోస్తా ఎన్ కౌంటర్ రావులపాలెం : అభివృద్దే ప్రధాన ద్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని నాలుగేళ్లలో ఆంధ్ర రాష్ట్రంలో అనూహ్యమైన అభివ ృద్ధిని తీసుకువచ్చిన ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదేనని రాష్ట్ర శాసన మండలి ఇంచార్జి చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం అన్నారు. సోమవారం రావులపాలెం మండలంలో 15 కోట్లతో నిర్మించనున్న ర్యాలి నుండి పలివెల వయా వేదిరేశ్వరం వెళ్లే రహదారి పనులకు వెదిరే శ్వరం సెంటర్ నందు రెడ్డి సుబ్రహ్మణ్యం శంకుస్థాపన చేశారు.అలాగే మండలంలోని పెంకులపాటి గురువు,వేదిరేశ్వరం, పితానివారి పాలెం గ్రామాలలో 10 లక్షల రూపాయల తో నిర్మించనున్న 4 బీసీ కమ్యూ టీ హాల్స్‌కు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా వేదిరేశ్వరం హై స్కూల్ నందు ఆర్ అండ్ బి వారు ఏర్పాటు చేసిన అవగాహన సద స్సులో ఆయన మాట్లాడుతూ ప్రజలకు కనీస అవసరాలు అయిన తాగునీరు, రోడ్స్ గ్రామాల్లో అనేక సదుపాయాలు ఏర్పాటుచేసి ,అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. కొత్తపేట నియోజక వర్గంలో ఎన్నడూ లేని విధంగా పెద్ద ఎత్తున రోడ్డు నిర్మాణాలు చేపట్టామన్నారు.ఈ నాలుగు ఏళ్ళలో టీడీపీ ప్రభుత్వం లో కొత్తపేట నియోజకవర్గంలో సుమారు 200 కోట్లతో రోడ్స్ అభివ ృద్ధి చేసాము అంటే అభివృద్ధి ఏ స్థాయిలో జరుగుతుందో ప్రజలు గ్రహిం చాలి అన్నారు. రాష్ట్ర విభజనతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అత్యంత చాకచక్యంగా రాష్ట్రప్రభుత్వం పరిపాలన సాగిస్తోందని అన్నారు. ప్రాంతాలు కులాలు మతాలు వర్గాలు విభేదాలు లేకుండా అవసరాలను బట్టి ఆయా ప్రాంతాల్లో అన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని చెప్పారు. ఈ దిశలోనే కొత్తపేట నియోజకవర్గంలో కూడా ఎనలేని అభివృద్ధి జరిగిందని ఆయన వెల్లడించారు.ఈ సోమవారం ఉదయం 15 కోట్ల రూపాయలతో నిర్మించనున్న రోడ్డు కు అభివ ృద్ధి పనులు ప్రారంభించడం ఆనందదాయకం అని అన్నారు.ఈరోడ్డుకు అంబేద్కర్ జ్యోతీరావుపూలే మర్గ్ గా నామకరణం చేస్తామని చెప్పారు. మిగిలిన కాలంలో కూడా పూర్తిస్థాయిలో ప్రజల అవసరాల మేరకు అభివృద్ధి పనులను తీసుకురావడానికి తన వంతు క ృషి చేస్తానని వెల్ల డించారు. ఈ కార్యక్రమాలలో మాజీ ఎమ్మెల్యే బండారు సత్యా నందరరావు డీసీఎమ్మెస్ చైర్మన్ కె.వి.సత్యనారాయణరెడ్డి సలాది రామక ృష్ణ వేదిరేశ్వరం గ్రామ పంచాయతీ పత్యేక అధికారిణి పిడుగు నాగమణి కార్యదర్శి నిమ్మకాయల సాయిరామ్ ధరణాల రామకృష్ణ వేగేశ్న చంద్రరాజు ఈదల నల్లబాబు కరుటూరి నరసింహారావు ముళ్ళపూడి భాస్కరరావు,ఎస్సై విద్యాసాగర్ సయ్యప్పరాజు రామక ృష్ణంరాజు జక్కం పూడి వెంకటస్వామి సిద్దిరెడ్డి పెద్దకాపు పడాలపాపిరెడ్డి బండారు సత్తిబాబు సయ్యప్పరాజు జనార్దనరాజు రెడ్డి రామక ృష్ణ,నామాల నాగేశ్వరరావు మైగాపుల గురవయ్యానాయుడు పోతుమూడి విజయలక్ష్మి,అల్లూరి సత్తిరాజు నెక్కంటి సత్యనారాయణ శ్రీనివాసరాజు ఆర్ అండ్ బి డీఈ సి.హెచ్ సత్యవేణి తహశీల్ధార్ వెంకటేశ్వర్లు ఎంపీడీఓ జగదాంబ మనే గోవిందు మాసాబత్తుల ఆనందరావు పెచ్చెటి చిన్నారావు కొవ్వూరి జగన్నాథ్ రెడ్డి కుడిపూడి వెంకటేశ్వర్లు అనే ముసలయ్య మద్దూరి సుబ్బారావు గ్రామ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచులు ఎంపిటిసిలు పలు మండలాల ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోడిపుంజుల పెంపకంలో మేటి.. కోటిపల్లి




- పందెం కోళ్ల కోసం పరుగులు
- రంగును బట్టి కోళ్లకు పెరిగిన డిమాండ్
- వేల నుంచి లక్షల పలుకుతున్న వైనం
- పెంపకం నుంచి శిక్షణ వరకు అన్నీ ప్రత్యేకమే..
- కోడి పుంజుల పెంపకం లక్షల్లో ఖర్చు.. కోటిపల్లి

నల్ల డేగపై నాలుగు లక్షలు... కాకి పుంజుపై లక్షన్నర... మైలపచ్చపై సై అంటే సై.. ఏంటీ లెక్కలనుకుంటున్నారా... సంక్రాంతి వస్తే పల్లెజనం నోట్లో నానే మాటలివి. గ్రామీణ ప్రజల సంక్రాంతి శోభకు అదనపు సొబగులద్దే కోడిపందాల్లో పందాలరాయుళ్లు కాసే మొత్తాలివి. లక్షల్లో కాదు కోట్లలో బిజినెస్. అంతా నోటిమాటే. చూసేందుకు సాధారణ పోటీలా ఎక్కడా 'నోటు' అలికిడే కనిపించకున్నా తెర వెనుక కోట్ల టర్నోవర్ వీటి స్పెషల్. పండగకు వారం రోజులే ఉండడంతో అప్పుడే గ్రామీణ ప్రాంతాల్లో పందాల జాతర ప్రారంభమైంది. సై అంటే సై అంటున్న యజమానులు తమ కోళ్లను ఐదు నెలల ముందు నుంచే ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. కఠోర శిక్షణ, బలవర్ధకమైన ఆహారంతో వాటి సామర్థ్యానికి అదనపు శక్తి సమకూర్చుకున్న కోడిపుంజులు బరిలో దిగేందుకు సిద్ధంగా ఉన్నాయి.

కోస్తా ఎన్ కౌంటర్ కాకినాడ రూరల్ : నియోజకవర్గంలో సంక్రాంతి సందడి మొదలైంది. పండుగకు మరో 10 రోజులు ఉండగానే నియోజకవర్గంలో ఎక్కడ చూసినా పండగ ముచ్చట్లు వినిపిస్తున్నాయి. రంగవల్లులు.. తినుబండారాలు.. వచ్చే బంధువుల జాబితాలతో బంధువులతో మహిళలు ముచ్చటిస్తూ ఉండగా, కోడి పందాలు ఎడ్ల బలప్రదర్శన గురించి పురుషుల మధ్య జోరుగా చర్చలు సాగుతున్నాయి. మరో







పది రోజుల్లో పందెం బరులు సిద్ధం కానుండడంతో పందెం కోళ్ల కోసం వేట మొదలైంది. పందెం కోళ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం..


కాకినాడ రూరల్ మండలం కొవ్వాడ గ్రామంలో కోటిపల్లి శ్రీను గత పది సంవత్సరాలుగా కోడి పుంజులు పెంపకంలో సిద్ధహస్తుడు. కోడి పుంజుల పెంపకం అంటే చాలా ఇష్టమని గత పది సంవత్సరాలుగా ప్రత్యేక శిక్షణతో కోడిపుంజుల పెంపకం చేస్తున్నాడు. సుమారు 30 రకాల కోడిపుంజుల జాతులు కోటిపల్లి ఖాతాలో ఉన్నాయి. కోడి పిల్లలను తయారు చేయించి, అవి పెద్దవి అయ్యే వరకు ప్రత్యేక శిక్షణ ఇస్తూ వాటిని ప్రత్యేక ఆహారంతో పోషిస్తుంటాడు. వీటి పోషణ కోసం నెలకు సుమారుగా లక్ష నుంచి లక్షన్నర వరకు ఖర్చు అవుతుంది. దీంతో సంక్రాంతి సమీపించడంతో పందెం రాయుళ్లు కోళ్ల కోసం ఎగబడుతుంటారు. బలమైన కోడికూత వినిపిస్తే చాలు క్షణాల్లో అక్కడ పందెంరాయుళ్లు వాలిపోతున్నారు. జాతి కోళ్ళు ఎక్కడ లభిస్తున్నాయో అక్కడికి వెళ్ళి పందెం రాయుళ్ళు బేరసారాలు సాగిస్తున్నారు. అయితే రంగును బట్టి కోడి ధర పలుకుతూ ఉంటుంది.

రకాలు..

కాకి, నెమలి, డేగ, పచ్చకాకి, పర్ల, సేతువు, పూల, పింగళి, కౌజు, నల్ల మచ్చల సేతువు, ఎర్రబోరా, నల్లబోరా, పింగళి, మైల, ఎర్రపొడ, కొక్కిరాయి, నల్ల సవల, ముంగిస, అబ్రాసు, గేరువా ఇలా చెప్పుకుంటూ పోతే బోలెడు ఉన్నాయి. ప్రాంతాలను బట్టి పేర్లు మారుతుంటాయి. ఇది పందెం కోళ్ళ చరిత్ర.

కఠోర శిక్షణ

పందెం కోళ్ల పెంపకం అంటే ఏదో ఆహారం పెట్టేస్తే సరిపోతుందనుకుంటే పొరపాటు. వాటికి మిలిట్రీ శిక్షణ అందజేస్తారు. బల వర్ధకమైన ఆహారం తినిపించడంతోపాటు రన్నింగ్, స్విమ్మింగ్, ఇతరత్రా శిక్షణలు అందజేస్తారు. కఠోర శిక్షణ అనంతరం ఒంట్లో నొప్పులు పోయేందుకు మసాజ్ చేస్తారు. రోజూ ఉదయాన్నే కోడిపుంజును పరిగెత్తిస్తారు. కోడి బాగా అలసిపోయాక దాని నోట్లో నీరుకొట్టి కఫాన్ని బయటకు తెప్పిస్తారు. దీనివల్ల పోటీ సమయంలో కోడిపుంజు అలసిపోకుండా ఉంటుంది. అనంతరం పచ్చికోడిగుడ్డు తెల్లసొన తినిపించి కాసేపటి తర్వాత మరో అరగంట పరిగెత్తిస్తారు. తర్వాత కాసేపు విశ్రాంతి ఇస్తారు. అనంతరం జీడిపప్పు, బాదంపప్పు, ఎండు ద్రాక్ష, ఎండు ఖర్జూరం, నల్లజీలకర్ర, తెల్లజీలకర్ర, గసగసాలు, తేనే దంచిన మిశ్రమాన్ని ముద్దగా తయారుచేసి కోడిపుంజులకు తినిపిస్తారు.







ధర వేలు...లక్షలు

పందెం కోళ్ల ధర వేల నుంచి లక్షల్లో ఉంటుంది.

ఒక్కో పుంజు తక్కువలో తక్కువ రూ.5 వేల నుంచి రూ.లక్ష వరకు పలుకుతుంది. కోడిపుంజుల సాధారణ ధర రూ.15 వేల వరకు ఉంటుంది. కాకుంటే సామర్థ్యం, శిక్షణ కాలం, పోటీల సంఖ్య తదితరాల ఆధారంగా వీటి ధర పెరుగుతూ వస్తుంది. కొన్ని ప్రత్యేక అంశాల వల్ల ఒక్కోసారి ధర రూ.లక్షలు దాటుతుంది.

Printed, Published and Owned by **Jillella Kaladhara Babu,** Published at D.No. 4-15 Subbaraopeta, Rajahmundry, PIN CODE :533103, East Godavari District, Andhra Pradesh and Printed at Neo Press D.No.6-84, Saibaba Puntha Road, Hukumpet, Rajahmundry, PIN CODE :533103, East Godavari District. Andhra Pradesh. Editor : **Jillella Kaladhara Babu**, RNI No. 74435/2016. Ph. 8919754345. Email : costaencounter@gmail.com. AP POSTAL H/RMY/101/2018-20